ఆనందోత్సవాల దీపావళి


పెద్దకొత్తపల్లిలో..


లింగాలలో


అమ్రాబాద్‌లో..


మన్ననూరులో..


చారకొండలో..


అమ్రాబాద్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా గురు, శుక్రవారాల్లో దీపావళి వేడుకలు ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. ఉదయం నుంచే ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రివేళ గుమ్మాల ముందు దీపాలు వెలిగించారు. చిన్నా పెద్ద తేడా లేకుండా టపాకులు కాల్చారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు సందడిగా గడిపారు. తీపి పిండి వంటలు చేసుకొని నోములు ఆచరించారు. నరకాసురుని దిష్టిబొమ్మను ప్రధాన కూడలీగుండా ర్యాలీ తీసి దహనం చేశారు.


నాగర్‌కర్నూల్‌లో ఇంటి ఎదుట చిన్నారులతో కలిసి టపాసులు కాల్చుతున్న కుటుంబసభ్యులు


తెలకపల్లిలో..


బిజినేపల్లిలో..


అచ్చంపేటలో..


అచ్చంపేటలో హారతి ఇస్తున్న మహిళలు


కోడేరులో..


వెల్దండ మండలం కొట్రలో..


మన్ననూరులో నరకాసురుడి దిష్టిబొమ్మను ర్యాలీగా తీసుకెళ్తున్న గ్రామస్తులు

క్లుప్తంగా

'గృహజ్యోతి'కి దరఖాస్తు చేసుకోవాలి

కల్వకుర్తిరూరల్: పట్టణంతో పాటు మండలంలో అర్హులైన విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతి పథకానికి మరోసారి దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ ఏఈ శ్రీనివాసులు కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండలంలో 'గృహజ్యోతి' అమలు కాని వినియోగదారులు విద్యుత్ సిబ్బందితో కలిసి గతంలో దరఖాస్తు చేసినా అర్హత రాకపోతే ఆ దరఖాస్తు రసీదును సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు తప్పనిసరి అన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తెలకపల్లి: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కే కేశవులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు చేస్తుండగా గాయపడిని కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా కేశవులు, ఉపాధ్యక్షుడిగా తిరుపతయ్య, కార్యదర్శిగా రాములు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



వెల్దండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో దీపావళి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ ప్రీమియర్ లీగ్‌లో గెలుపొందిన గురువారం రాత్రి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత క్రీడారంగాల్లో రాణించాలన్నారు. మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నాయకులు రషీద్, తిరుపతి రెడ్డి, పుల్లయ్య, కిష్టాల్, తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు మొక్కజొన్న కంకులు దగ్ధం



లింగాల: మండల కేంద్రం శివారులో నిల్వ ఉంచిన మొక్కజొన్న కంకులు ప్రమాదవశాత్తు దగ్ధమైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రైతు గొడవర్ల తిర్పతయ్య మొక్కజొన్న కంకుల కుప్పను నిల్వ చేశాడు. గుర్తు తెలియని వ్యక్తులు కంకులకు నిప్పుపెట్టారు. ఇది గమనించిన చుట్టు పక్కల వారు మంటలను ఆర్పారు. బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

శివస్వాములకు దుస్తుల పంపిణీ



కల్వకుర్తిరూరల్: కార్తీకమాసం ప్రారంభం కానున్న సందర్భంగా మొదటిసారి శివమాలలు ధరించిన మాలాధారులకు దుస్తులను లోకనాథం అందించారు. గురుస్వామి ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ 41 రోజులపాటు దీక్ష చేపట్టే శివస్వాములకు దుస్తులు అందించడం సంతోషకరమన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

నాగర్‌కర్నూల్‌రూరల్: మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం మండల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కోటేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

చెక్కులు అందజేత

పాన్‌గల్: మండలంలోని దావాత్‌ఖాన్‌పల్లికి చెందిన సుల్తాని, దావాత్‌ఖాన్‌పల్లితండాకు చెందిన రాంబాబునాయక్‌కు మంజూరైన సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తానికి రూ.25వేలు, రాంబాబునాయక్‌కు రూ.14వేల చెక్కు మంజూరయినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రోశయ్య, రాజవర్ధన్‌నాయుడు, నాగరాజ్, అశోక్‌నాయుడు, సుధాకర్, రాం

ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి


అచ్చంపేటలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొల్లాపూర్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న టీపీసీసీ సభ్యుడు రంగినేని జగదీశ్వరుడు

సాక్షి, నెట్‌వర్క్: ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి అని టీపీసీసీ సభ్యుడు రంగినేని జగదీశ్వరుడు అన్నారు. గురువారం కొల్లాపూర్ శ్రీవాణి విద్యా నిలయంలో ఇందిరాగాంధీ 40వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదలకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. అచ్చంపేటలో తెలకపల్లి, వెల్దండ, మన్ననూరులో వర్ధంతిలో నాయకులు పాల్గొని ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అచ్చంపేటలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, వెల్దండ మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధికి కృషి



నాగర్‌కర్నూల్‌రూరల్: వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కౌన్సిలర్ బాదం సునీత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె భూమిపూజ చేశారు. వార్డులో 3 కిలోమీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతునట్లు పేర్కొన్నారు. నాయకులు నరేందర్, బాబు, రమేష్, మహమ్మద్, ప్రవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి



కల్వకుర్తిరూరల్: విద్యార్థులు జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించాలని రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-19 ఖోఖో జట్లకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ యాదయ్యగౌడ్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి, హెచ్‌ఎం వెంకటరమణ, జలాల్, నిజాముద్దీన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

స్వేరోస్ మండల అధ్యక్షుడిగా ఆంజనేయులు



నాగర్‌కర్నూల్‌రూరల్: మండల స్వేరోస్ అధ్యక్షుడిగా కుసునూరు ఆంజనేయులును జిల్లా స్వేరోస్ కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ జ్ఞానవంతమైన సమాజం నిర్మించడమే స్వేరోస్ లక్ష్యం అన్నారు. ఉపాధ్యక్షుడిగా బాలకృష్ణ, కార్యదర్శి పగుడాల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి మనోహర్, రమేష్, శివ, ప్రశాంత్ తదితరులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో జిల్లా స్వేరోస్ సహాయ కార్యదర్శి మబ్బురాము, అసెంబ్లీ అధ్యక్షుడు మంతటి ఆనంద్, పాదాల రాము, సంపత్‌కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి దూరంగా ఉండాలి



దోమలపెంట: ఉద్యోగులు అవినీతికి దూరంగా ఉండాలని శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ కేంద్రంలో చీఫ్ ఇంజినీర్ రామసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం అవినీతి నిర్మూలన వారం పురస్కరించుకొని ఇంజినీర్లతో సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ(సివిల్)రవీంద్రకుమార్, ఎస్‌ఈ(ఓ అండ్‌ఎం)ఆదినారాయణ, డీఈలు, ఏడీఈలు, ఏఈలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే సకాలంలో పూర్తి చేయాలి

వెల్దండ: సమగ్ర ఇంటింట సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు, ఎన్యూమరేటర్లకు సామగ్రిని పంపిణీ చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు ఇంటింట తిరుగుతూ ఇళ్ల సంఖ్యను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, కార్యదర్శులు తదితరుల ఉన్నారు.

చారకొండ: మండలంలోని 49 మంది ఎన్యూమరేటర్లు, 6 మంది సూపర్‌వైజర్లు కుటుంబసర్వేలో పాల్గొంటారని ఎంపీడీఓ పేర్కొన్నారు. ఇంటింటి సర్వేలో ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

తాడూరు: ఈ నెల 6 నుంచి ప్రారంభమయ్యే సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి పవన్ ఆధ్వర్యంలో ఇళ్ల గుర్తింపు చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నాగమల్లేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో గురువారం ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆ సంఘం జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ ఎగురవేసి మాట్లాడారు. కార్మికులపక్షాన నిరంతరం పోరాడుతామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, వాడాల బాలపీరు, నాగయ్య, రఘురాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా మండలంలోని కల్వకోల్‌లో సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు సంఘం జెండాను ఎగురవేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, బాలపీర్, బాలస్వామి, వెంకటేష్, కురుమయ్య, ప్రకాష్, శివ పాల్గొన్నారు.

తుమ్మెన్‌పేటలో చోరీ: కేసు నమోదు

బల్మూర్: తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన మండలంలోని తుమ్మెన్‌పేటలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన లక్ష్మమ్మ ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి కొండారెడ్డిపల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లింది. శుక్రవారం ఇంటికి రాగా తాళం పగులగొట్టి వస్తువులు చిందరవందరగా పడి ఉండటంతో దొంగతనం అయినట్లు భావించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తులం బంగారంతో పాటు రూ.40 వేల నగదు చోరీకి గురైనట్లు ఎస్‌ఐ రమాదేవి తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పెద్దకొత్తపల్లి: హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో కల్మూరి ప్రణయ్(19) చికిత్స పొందుతూ శుక్రవారం హైదరాబాద్‌లో మృతి చెందాడు. పెద్దకార్పాముల గ్రామానికి చెందిన ప్రణయ్ అక్టోబర్ 30వ తేదీన మోటార్‌సైకిల్‌పై వీరయ్య, వీరేష్‌లతో కలిసి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా చిన్నకార్పాముల గ్రామం వద్ద మోటార్‌సైకిల్ అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో ప్రణయ్ గాయపడ్డాడు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి తండ్రి ఎల్లస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్‌ఐ సతీష్ తెలిపారు.

వెల్దండ: మండలంలోని పోషమ్మగడ్డతండాకు చెందిన వడ్యావత్ పవన్(23) చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. వేరుశనగా పంట సాగుకోసం ఈ నెల 18న రోటవేటర్ సహాయంతో పొలాన్ని చదునుచేస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్‌లో పడి గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని యెన్నమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

విద్యార్థుల హర్షం



తెలకపల్లి: కాస్మోటిక్ చార్జీల పెంపుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిపూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంపై హర్షిస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ రశ్మి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేపు గౌడ ఉపాధ్యాయులకు సన్మానం

నాగర్‌కర్నూల్‌రూరల్: నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన గౌడ కులస్తులను ఈ నెల 3న జిల్లా కేంద్రంలోని లక్ష్మీనారాయణ ఫంక్షన్‌హాల్‌లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం నాయకులు లాల్‌కోట వేణుగోపాల్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నవోదయలో ఐక్యతా పరుగు



బిజినేపల్లి: వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా సమీప కాలనీల్లో ఐక్యతా పరుగును నిర్వహించారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జీ.జానకిరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల విరాళం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని రామాపురం గ్రామ సమీపంలో గుట్ట పై వెలసిన వేంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో నిర్మాణం చేస్తున్న వంటశాల గది నిర్మాణానికి గ్రామానికి చెందిన నల్లవెల్లి ఎల్లమ్మ రూ.2 లక్షల విరాళం ఇచ్చారు. ఆమెను ఆలయ కమిటీ నిర్వాహకులు ఆమెను అభినందించారు. గురువారం వంటశాల గదికి కమిటీ సభ్యులు భూమి పూజ చేశారు.

3 నుంచి గంగమ్మ జాతర

వీపనగండ్ల: మండల కేంద్రంలో దీపావళి పండుగ పర్వదినంతో పాటు 3వ తేదీ నుంచి గంగమ్మ జాతర ఘనంగా జరుగనుంది. ప్రతియేటా జాతర సందర్భాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాల నుంచి పలువురు భక్తులు వచ్చి గంగమ్మకు మొక్కులు చెల్లించుకుంటారు. గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి నాటకాన్ని కళాకారులు ప్రదర్శిస్తారు. ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు.



ఆర్థికసాయం అందజేత

కొల్లాపూర్ రూరల్: మండంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన పగిడాల వెంకటస్వామి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. గ్రామ, మండల బీఆర్‌ఎస్ నాయకులు రూ.15 వేలు 50 కేజీల బియ్యంను బాధిత కుటుంబానికి అందజేశారు. మండల అధ్యక్షుడు రామచంద్రం, కాటం జంబులయ్య, నరేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

చారకొండ: మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గురువారం కాంగ్రెస్ నాయకుడు ఆశాదీప్ రెడ్డి రూ.10 వేలు, గ్రామస్తులు రూ.21 వేలు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. సాంబయ్య గౌడ్, పర్వతాలు, వీరయ్య, శంకర్, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

ఘన సన్మానం



కల్వకుర్తిరూరల్: రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా నియామకమైన కేవీఎస్‌రెడ్డిని శుక్రవారం కొండారెడ్డిపల్లిలోని ఆయన స్వగృహంలో గెస్ట్‌లెక్చరర్ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ సదానందంగౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో భీమేశ్వర్, బాలరాజు, శ్రీనివాస్, లక్ష్మన్, నాగరాజు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

వెల్దండ: అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు వస్తుందని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐ కుమారస్వామి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదన్నారు. కార్యక్రమంలో సీఐలు నర్సింహులు, నాగార్జున, ఎస్‌ఐలు కురుమూర్తి, శ్రీనివాసులు, మహేందర్, ఏఎస్‌ఐలు, పోలీస్‌సిబ్బంది, ఆయా పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



చారకొండ: కార్తీకమాసం పురస్కరించుకొని మండలంలోని జూపల్లిలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఆకు పూజ నిర్వహించారు. గ్రామంలో పురవీధుల గుండా భజన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రసన్నాంజనేయ దేవాలయంలో ఆకు పూజ చేశారు. అనంతరం శివుడికి అభిషేకం నిర్వహించారు. భక్తులు భక్తి కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటయ్య గౌడ్, భజన భక్తులు తిరుపతయ్య చారి, గంగల అర్జున్, పల్సి కొండల్ గౌడ్, చంద్రయ్య, లింగయ్య, నారయ్య, జంగయ్య, వంశీ, భాస్కర్ రాములు, మహిళలు తదితరులు ఉన్నారు.